
# థ్రిల్




**మనం** ఇప్పుడు వెళ్ళే పార్క్ రాములపాడులో ఉంది. గోపాల్ అక్కడే ఉంటున్నాడు'' అన్నాడు రాజారావు.

ఎనిమిదిన్నర అయింది అప్పటికి సమయం. పశ్చిమ జర్మనీ 'బాన్' నుండి వచ్చేను నా దేశం, నా వూరు. రాజారావూ, నేనూ, గోపాల్ చిన్ననాటి స్నేహితులం. బాన్‌లో ప్రసిద్ధి చెందిన ఒక కెమికల్ ఫర్మ్‌లో పని చేస్తున్నాను. రాజారావు శ్రీకాకుళంలో వ్యాపారం చేస్తున్నాడు. గోపాల్ శ్రీకాకుళం జిల్లాలో ఒక ఏజెన్సీ ఏరియాలో స్నేక్ పార్క్ పెట్టాడు. రాములపాడు ఆ వూరి పేరు.

గోపాల్ స్నేక్ పార్క్‌కి మంచి పేరు వచ్చింది. విషం ప్రాణం పోసే ఔషధంగా మారుతున్న ఈ రోజుల్లో వాడి స్నేక్ పార్క్‌నుండి ఎగుమతి అయ్యే విషానికి మంచి డిమాండ్ వచ్చింది. వీలైతే వాడి పార్క్‌కి మా కంపెనీ ఆర్డరు సంపాదించాలని నా ఉద్దేశం. ఆదివారం కనుక రావడానికి ఒప్పుకున్నాడు రాజారావు. మళ్ళీ మూడు రోజుల్లో నేను వెళ్ళిపోవాలి.

"చిన్నప్పటినుండి సాహసాలంటే చాలా ఇష్టం వాడికి. ఇప్పుడు కూడా ప్రమాదమైన పనినే వృత్తిగా ఎంచుకున్నాడు'' అన్నాను రాజారావుతో.

పోర్టికోలో ఉన్న కారులో అన్నీ సర్దేస్తున్నాడు రాజారావు. నా మాటలు విని వెనక్కి తిరిగి నవ్వి అన్నాడు—"విదేశాలలో ఉండి మన దేశపు అలవాట్లు మర్చిపోయేవులా ఉంది.''

"అంటే...?''సందిగ్ధంగా అడిగాను.

"మన చేతికి మట్టికాకుండా పని జరగాలన్నది ఈ దేశ ప్రజల ముఖ్య సిద్ధాంతం. అలాగే గోపాల్ కూడా. వాడు పాములను పట్టడు. వాడి చేతి క్రింద మనుషు లున్నారు. వాళ్ళు పడతారు. వీడు కేవలం విషం తీస్తాడు. ఆధునిక పద్ధతుల్లో తీస్తాడు. ఆ సమయంలో కూడా తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ తీసుకొనే విషాన్ని తీస్తాడు'' అన్నాడు.

"కారెక్కు. వెళ్దాం. ఎండెక్కుతోంది.''

అన్నీ ఉన్నాయో, లేదో చూసుకొని కెమెరా జాగ్రత్తగా గ్లవ్ కంపార్ట్‌మెంట్‌లో పెట్టాను. అది చూసి అడిగేడు: "కెమెరా ఎందుకు?''

"పోలోరాయిడ్ కెమెరా ఇది. పశ్చిమ జర్మనీలో స్పెషాలిటీ! ఫొటో తీసిన వెంటనే ప్రింట్స్ వస్తాయి. ఇవేళ పౌర్ణమిట. కేలెండర్లో చూసేను. రాత్రి వెన్నెల్లో దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి'' అన్నాను.

చిన్నగా నవ్వి వూరుకున్నాడు రాజారావు. కారు స్టార్టయింది.

• • •

రాములపాడు చేరేసరికి ఎండ చల్లబడిపోసాగింది. గోపాల్‌కి ముందే కబురు చేసేడు రాజారావు. అందుకే బస్టాండ్ దగ్గర కాసేడు. మమ్మల్ని చూస్తూనే వాడి ముఖం ఆనందంతో నిండిపోయింది.

"ఎన్నాళ్ళయింది చూసి! రండి! వెల్‌కమ్ టు స్నేక్ పార్క్'' అన్నాడు ఆప్యాయంగా కౌగిలించుకుంటూ!

"ఎప్పుడొచ్చేవ్ బాన్‌నుండి? ఏమిటి విశేషాలు?'' అడిగేడు.

"మనం ముందుకు వెళ్దామా? లేక ఇలానే...'' రాజారావు చిరునవ్వుతో అడిగేడు.

"సారీ, భాయ్! పదండి'' అన్నాడు

మోదుకూరి
జితేంద్ర శర్మ

కారెక్కుతూ.

"బాబుగారూ...'' అన్నాడు అతని పక్కన అంతవరకూ నిలబడ్డ వ్యక్తి.

"నువ్వు వెనక వచ్చేయ్, కాళయ్యా!'' అన్నాడు. ఒక పక్క ఆజ్ఞాపిస్తూ, ఇంకోపక్క పరిచయం చేస్తూ.

ఆరడుగుల శరీరంతో నల్లగా, ఏకశిల రాయిలా ఉన్నాడు కాళయ్య.

కారు విశాలంగా చెట్ల గుబురులతో ఉన్న ఇంటిముందు ఆగింది.

పూరిగడ్డితో వేసిన ఇంట్లోకి తీసుకు వెళ్ళాడు. బయట ఎంత నిరాడంబరంగా ఉందో లోపల అంత ఆధునికంగా ఉంది ఆ ఇల్లు. ఇద్దరికీ వేర్వేరు రూములు ఇచ్చాడు.

మరో గంటకి భోజనాలు చేసి హస్కులో పడ్డాం. రాజారావు నిద్ర వస్తోందని చెప్పి వెళ్ళి పడుకున్నాడు.

నేనూ, గోపాల్ బయటపడ్డాం. చుట్టూ చెట్లతో అడవిలా ఉంది. చల్ల చల్లగా ఉంది అక్కడ.

చాలా చక్కగా అమర్చాడు స్నేక్ పార్క్‌ని. ప్రమాదం కలిగించని కొండచిలవలు, మిగిలిన పాములని ఒకప్రక్కగా, అతి ప్రమాదకారులను ఒకప్రక్కగా, విదేశాలనుండి తెప్పించిన పాములను ఇంకో ప్రక్కగా అమర్చాడు, ఆల్బమ్‌లో స్టాంపులను అంటించినట్లు.

గడ్డితో వేసిన ఇంటిచుట్టూ గాజు తొట్టెల్లాగా అమర్చి, ఆ తొట్టెల్లో రాళ్ళు, ఇసుక, చిన్న చిన్న కొమ్మలు అన్నీ పెట్టి, అందులో పెట్టేడు పాముల్ని. ఒకొక్క పాము పేరు, అది దొరికే ప్రదేశం, అది ఏ ఆహారం తీసుకుంటుందో, ఎలా గుడ్లని పెడుతుందో అన్నీ తెలుగులో, ఇంగ్లీషులో వ్రాసేడు వివరంగా. రక రకాల పాములు. వూహలో తల్చుకోడానికే భయమేసే పాములు. అలా ఉండగా చూడటానికి చాలా వింతగా, థ్రిల్లింగ్‌గా ఉంది.

"ప్రపంచంలో అతి ప్రమాదకారులైన పాములు పన్నెండు రకాలు మాత్రమే. అందులో మన నాగుపాము, కింగ్‌కోబ్రా అంటారు—ఒకటి. అమెరికాలో కనబడే రాటిల్ స్నేక్ అన్నింటి కన్న ప్రమాదకారి. కాని నాగుపాము అంత అందమైన పాము మరొకటి లేదు ప్రపంచంలో'' అన్నాడు, ఇండియన్ కోబ్రా అని రాసి ఉన్న తొట్టెను చూపిస్తూ. అందులో చాలా పాములున్నాయి, ఒకదానిని ఒకటి చుట్టుకొని, మూల మూలల పడుకుని.



**చేతి పనిని ఒకదానిని నేర్చుకొనుము రేడియో అండ్ టెలివిషన్ శిక్షణ**

ముఖముఖముగాను, తపాలుద్వారాను అన్ని రకములైన రేడియో, టెలివిషన్. టేప్ రికార్డర్, ఆంప్లిఫయరులను మంచి పద్ధతిలో మరమ్మతు చేయుటకును, కూర్చుటకును శిక్షణ ఇచ్చుచున్నాము.

ఏర్ కండిషనర్ అండ్ రెఫ్రిజిరేటరు.

శిక్షణ : ముఖముఖముగాను, తపాలు ద్వారాను అన్ని రకములైన ఏర్ కండిషనర్, రెఫ్రిజిరేటరు, వాటరు కూలర్, డీఫ్రీసర్, కాంబినేషన్ కూలర్, పేకేజు యూనిట్ సెంట్రల్ ప్లాంట్, సేఫ్టీ ఐస్‌క్రీం మొదలగు మిషన్‌లను మరమ్మతు చేయుటకు శిక్షణ ఇచ్చుచున్నాము.

మోటారు రీ వైండింగ్ ఆండ్ హవుస్ వైరింగ్ శిక్షణ.

అన్ని రకములైన టేబిల్‌ఫ్యాన్, సీలింగ్ ఫేన్, సింగిల్ ఫేస్, 3 ఫేస్ మోటారులను అన్యుల సహాయము లేక వైండింగ్ చేసి యంత్రింప జేయుటకును, ఆటోమేటిక్ స్టార్టర్, సెమి ఆటోమేటిక్ స్టార్టర్, రివర్స్ టైమ్ స్టార్టర్, స్లిప్‌రింగ్ స్టార్టర్ లాంటి ఎలక్ట్రిక్ పరికరములను మరమ్మతు చేయుటకును, ట్రాన్స్‌ఫార్మర్ వైండింగ్ చోక్ వైండింగ్ నేర్పించుచున్నాము. హవుస్ అంత్ వైరింగ్ కోర్సు ఉన్నది. తపాలు ద్వారాను నేర్చుకొనవచ్చును. వెల్డర్, ఫిట్టర్, టర్నర్, కార్ మెకానిక్, ప్లంబర్, కార్‌పెంటర్, టైలరింగ్ మొదలగు కోర్సులును, హాస్టల్ వసతి కూడా ఉన్నది.

వివరములకు 35 పైసల స్టాంపు పంపవలెను.

**ప్రిన్సిపాలు వి. గోవిందస్వామి**

రచించిన టెక్నికల్ పుస్తకములు

1. రేడియో మెకానిజం అండ్ రిపేరింగ్ (తమిళనాడు సర్కారు వారిచే బహుమతి పొందినది)
2. ట్రాన్సిస్టరు మెకానిజం అండ్ రిపేరింగ్.
3. టెలివిషన్ మెకానిజం అండ్ రిపేరింగ్.
4. ఆంప్లిఫయరు మెకానిజం అండ్ రిపేరింగ్.
5. రెఫ్రిజిరేషన్, ఏర్ కండిషనర్ మెకానిజం అండ్ రిపేరింగ్.
6. మోటారు రీ వైండింగ్.
7. టేప్ రికార్డర్ మెకానిజం అండ్ రిపేరింగ్.

పై పుస్తకములను చదివి అన్యుల సహాయము లేక రిపేరులను సరి చేయవచ్చును. ధర వివరములకు వ్రాయుము.

వి. పి. పి. లేదు.

**GEMINI INSTITUTE OF ENGINEERING TECHNOLOGY,**

**13, UMPHERSON STREET, MADRAS-600 001.**

"వెన్నెల్లో పడగ విప్పుకొని నిల బడ్డప్పుడు చూడాలి దీని అందం!" మెచ్చుకోలుగా అన్నాడు.

వెంటనే నాకు కెమెరా గుర్తొచ్చి అడిగేను—"వాటికి విషం ఉందా?"

ఎంత మామూలుగా అడిగినా నా కంఠంలో ధ్వనించిన భయాన్ని గమనించి నవ్వేడు గోపాల్.

"వూహూ! నిన్ననే తీసేసేను విషం. ఫ్రిజులో ఉంది అంతా. బహుశా రేపు పంపేస్తాను. లాస్ ఏంజెల్స్ నుండి ఒక ఆర్డర్ ఉంది. వాళ్ళకి పంపాలి" అన్నాడు.

రూమ్ చేరుతుండగా అడిగేను— "నువ్వు పట్టావా పాముల్ని?"

"వూహూ! నేను పట్టను. కాళయ్య పడతాడు ఎక్కువగా. ఇంకెవరైనా తెస్తే కొంటాను."

"ప్చ్! నీ కేమైనా అనుభవాలు ఎదురవుతాయనుకున్నాను" అన్నాను నిరాశగా.

"అనుభవాలు!" చిన్నగా నవ్వేడు. కొంచెంసేపు ఆగి అన్నాడు మళ్ళీ ఎదురుగా వస్తున్న కాళయ్యని చూసి. "ఒకే ఒకసారి ఎదురయింది."

"ఏమిటి?" ఆత్రతగా అడిగేను.

కుర్చీల్లో కూర్చున్నాం. చీకటి పడసాగింది. 'హిస్'మన్న శబ్దం పక్షుల కిలకిలారవాలతో కలిసిపోతూంది.

"ఒకే ఒక్కసారి వెళ్ళాను కాళయ్యతో. ఈ దగ్గర్లో ఉన్న పొదలకు రెండు రోజులై పాము వస్తోందని రైతులు చెప్పారు. కాళయ్య వెళుతుంటే నేను సరదాగా వెళ్ళాను. ఆ పొదని సులువుగానే గుర్తుపట్టాడు కాళయ్య. ఆ పొద పక్కనే ఆ పొదలోకి పాము తరుచు వస్తున్నట్లు గుర్తులు ఒక పార, కొంత దారిలా ఆ పొదవైపు గుర్తు. కాళయ్య గుర్తులు అవి. చీకటి పడే దాక రాలేదు పాము ఆ పొద దగ్గరికి. కాళయ్య, నేను ఆ పొదకి కొంచెం దూరంలో కూర్చొని, వూపిరి పీల్చుకోవటానికి కూడా సందేహిస్తూ. ఆ పాముకోసం ఎదురు చూడసాగేం. చీకటి పడింది. వెన్నెలరోజు అనుకుంటూ—" ఆపి కాళయ్యని అడిగేడు: "వెన్నెల ఉందికదూ?"

కాళయ్య అవునన్నట్లు తలూపేడు.

"ఇద్దరం చెట్లలోంచి, ఆకుల మధ్య నుంచి పడుతున్న వెన్నెల్లో అలా కూర్చున్నాం. ఇంతలో ఎడమపక్క నుంచి 'హిస్' మని వినబడింది. కాళయ్య బరువుగా వూపిరి వదుల్తున్నాడు అనుకొని 'ష్' అని మందలించి వూరుకొన్నాను. మళ్ళీ హిస్‌మంది. అప్పుడు గుర్తొచ్చింది కాళయ్య నా కుడిప్రక్కన కూర్చున్నాడని. దడదడ లాడుతున్న గుండెతో బెదురుగా, వోరగా చూసేను. అక్కడుంది."

"ఏమిటీ?" ఆత్రతగా అడిగేను.

"పాము."

"నాగుపాము?!"

"అవునుమేంఎదురుచూస్తున్న నాగుపాము. అడుగుపైకి నిలబడి, పడగ విప్పి హిస్‌మంటూ బుస కొడుతూంది. నాకు వూపిరి ఆగిపోయినట్లయింది. భయంతో ఏం చెయ్యాలో తోచలేదు. నాకు కాళ్ళు, చేతులు ఆడలేదు. నా కళ్ళు నిశ్చలంగా ఆ పామునే చూడసాగాయి.

"ఎలావెళ్ళాడో తెలీదు, కాళయ్య అంత కన్న నిశ్శబ్దంగా, ఆ పాము వెనక్కి వెళ్ళాడు. కాళయ్య చెయ్యి ఆ పామువైపు సాగడం చూశాను. నాకు మళ్ళీ స్పృహ వచ్చేసరికి కాళయ్య ఆత్రతగా నావైపు చూస్తూ కనబడ్డాడు. ఇప్పటికీ ఆ అనుభవం తల్చుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది" అన్నాడు ఆగుతూ గోపాల్.

"మరి కాళయ్య కదిలితే ఆ పాము శబ్దం వినలేదూ?" అడిగాను.

"పాములకు చెవులుండవు. అది భూప్రకంపనాలనుబట్టి అలికిడిని కనుక్కుంటుంది. అసలు ఆ వేళ నేనలా కొయ్యబారి పోవడం పనికి వచ్చింది– ఆ పాము ఎటెన్షనంతా నా మీద ఉండడం వల్ల కాళయ్య పని సులువైంది."

"గుడ్‌గాడ్! ఆ హిస్ మన్న శబ్దం రాగానే నువ్వు కాలో, చెయ్యో కదిపి ఉంటే . . ."

"కదిపి ఉంటే బాన్ నుండి వచ్చిన మిత్రుడితో గోపాల్ మాట్లాడుతూ కూర్చునేవాడుకాదు" అన్నాడునవ్వుతూ.

"భోజనాలసమయం మళ్ళీఅయింది" అన్నాడు రాజారావు నిద్ర నుంచి లేచి వస్తూ.

భోజనం చేస్తూ పాముల మనస్తత్వం గురించి, తన కొచ్చిన ఆర్డర్స్ గురించి, ప్రభుత్వం నుండి అనుమతి సంపాదించడంలో రాజారావు ఎలా సహాయపడిందీ వివరంగా చెప్పాడు గోపాల్.

రాత్రి తొమ్మిది అయింది.

వెన్నెల పుచ్చపువ్వులా మెరిసిపోసాగింది. నేను, రాజారావు కెమెరా పట్టుకుని బయటపడ్డాం. గోపాల్ నిద్ర వస్తూందని రాలేదు. కాళయ్య అరుగు మీద నిద్రపోసాగాడు. రాజారావు ఆరు సెల్స్ ఉన్న టార్చిలైట్ ఒకటి, ఆత్మరక్షణార్థం ఒక పెద్దకర్ర పట్టుకున్నాడు. గోపాల్ సలహా మీద వాడి షూస్ వేసుకున్నాం. మోకాళ్ళదాకా వస్తాయి ఆ షూస్. అంతకుమించి పై

ప్రదేశంలో కుట్టలేవట పాములు.

వెన్నెల వెండిలా మెరుస్తూ కన బడుతూంది ఆకుల మీద. అక్కడక్కడ నిద్రలో ఉలిక్కిపడ్డట్టు అరిచే పక్షుల అరుపులు మినహా ప్రకృతి నిశ్శబ్దంగా ఉంది, ఒక పెద్ద లాండ్‌స్కేప్‌లా! మంచి దృశ్యాలు చూస్తున్నానన్న ఎక్సైట్‌మెంట్‌తో నడుస్తున్న నన్ను అదలించ సాగాడు రాజారావు.

రామలింపాడు ప్రక్కనే ఉన్న ఒక వాగు ఒడ్డున కూర్చున్నాం. నీళ్ళు శబ్దంలేకుండా మెత్తగా జారిపోతున్నాయి. చాలాసేపు నిశ్శబ్దంగా, మాట్లాడితే శబ్దమయి ప్రక్కకంతా మాయమయిపోతుం దేమోనన్న భయంలో నిశ్శబ్దంగా కూర్చున్నాం.

చివరికి రాజారావు అన్నాడు—"పోదాం పద." లేచాను.

పార్కులోకి ప్రవేశిస్తుంటే రాజారావు చటుక్కున నా చేయి పట్టుకుని ఆపాడు.

"ఏమిటీ?" అడిగాను.

"ష్! అటువైపు చూడు." చిన్న స్వరంతో తర్జని చూపిస్తూ అన్నాడు.

పాము!

నాగుపాములా ఉంది—ఒక మూల పడుకుంది చుట్టుకుని.

మధ్యాహ్నం కేజలో చూశాను. బయటికెలా వచ్చిందో అర్థం కావడం లేదు. తప్పించుకుందా? ఏమో?

వెన్నెల సూటిగా ఆ పాముమీద పడుతూంది.

కెమెరా సిద్ధంచేసుకుని రాజారావుతో అన్నాను—"చిన్నగా అలికిడి చెయ్యి."

నేను చేస్తున్న పనిని చూడలేదు రాజారావు.

కర్రతో నేలను కొడుతూ "ష్... ష్" అన్నాడు.

చటుక్కున పడగ విప్పి మావైపు చూసింది.

వెంటనే ఫ్లాష్ నొక్కాను.

'బుస్' మంది కోపంగా.

దగ్గరికి వెళ్ళబోయాను. రాజారావు చెయ్యి పట్టుకుని ఆపాడు.

"ఫరవాలేదు. విషం తీసేసిందే!" అని ఆ పాము దగ్గరికి వెళ్ళాను. "రాజారావ్! నువ్వు ఇటువైపు రా!" అన్నాను.

రాజారావు దగ్గర కర్ర ఉం డికనక రాజారావునే ప్రత్యేకించి చూడసాగింది. రాజారావు అటు వెళ్ళగానే 'బుస్' మంటూ అటు తిరిగింది.

పడగ మీద ఉండే సులోచనల్లాంటి డిజైన్ పడేలా ఫోటో తీశాను.

బుస్‌మని బుస కొడుతూంది కానీ, చురుగ్గా కదల్లేకపోతూంది ఆ పాము.

ఇంకా మంచి పోజు రావాలని తోక పట్టుకుని లాగి, చటుక్కున రెండడుగులు వెనక్కి వేసేను. రెచ్చిపోయిన కోపంతో 'హిస్' మంటూ లేచి నావైపు తిరిగింది. అప్రయత్నంగా నా వేలు ఫ్లాష్ నొక్కినా ఆ కోపం, ఆవేశం చూసి భయం వేసింది.

మెల్లగా పాక్కుంటూ పక్కనున్న పొదలోకి వెళ్ళిపోయింది.

దాని కడుపు ఎత్తుగా ఉండటం చూసి అన్నాడు రాజారావు: "దేన్నో తినేసింది. అందుకే చురుగ్గా కదల్లేకపోతూంది."

లోపలికి వెళ్ళి పడుకున్నాం.

మర్నాడు ఉదయం లేచేసరికి ఎండ వేడి హెచ్చుతోంది. రాజారావు అప్పటికే హడావుడి పడుతున్నాడు.

తయారయిన ఫోటో ప్రింట్సు తీసి చూశాను. అద్భుతంగా వచ్చాయి. పాముని మరీ బాగా వచ్చాయి, సహజంగా. బాంబేలో నా మిత్రులు ఆశ్చర్యపోతారు, ఈ ఫోటోలు చూసి. లాండ్ ఆఫ్ స్నేక్ చార్మర్స్ అని పేరు ఇండియాకి. విషం లేని పామును తీసేం అని చెప్ప కూడదు. థ్రిల్ ఉండదు అలా చెపితే— అనుకున్నాను.

గోపాల్ కోసం బయటికి వెళ్ళాం. కాళయ్య, గోపాల్ ఎక్కడో ఉన్నారు.

రాజారావు అసహనంగా కేకవేశాడు. "గోపాల్!"

"ఇక్కడున్నా"అని ఒక మూలనుంచి సమాధానం వచ్చింది.

అటువైపు వెళ్ళాం. గోపాల్‌కి ఫోటో చూపించి ఎడ్వెంచర్ గురించి చెప్పాలని ఆత్ర పడసాగాను.

కాళయ్య పొదల్లో ఏదో వెతుకుతూంటే, గోపాల్ ఎడంగా నిలబడి సలహాలు ఇస్తున్నాడు.

"ఫోటోలు చూడరా!" ఫోటోలు ఇచ్చాను.

"ఒక్క క్షణం" అని కాళయ్యని పిలిచి ఫోటో చూపించాడు. "ఇదే ఆ పాము."

కాళయ్య మౌనంగా తలూపి పక్కనున్న పొద దగ్గరికి వెళ్ళాడు.

"రాజారావు ఉదయంచెప్పేడు రాత్రి సంఘటన. నా కేజలోంచి పాములు తప్పించుకోవడం అసాధ్యం. అది ప్రమాదం కూడా! అందుకే కాళయ్యకి చెప్పాను వెంటనే కేజీ దగ్గరికి వెళ్ళి చూసేం. అన్నీ ఉన్నాయి. ఏఒక్కటీ తప్పించుకోలేదు."

"అయితే...అంటే... 'ఇద్దరం ఒకే సారి ఆసిందగ్ధంగా అడిగేం.


"దొరికింది..." కేకవేస్తూ పొద ల్లోంచి వచ్చాడు కాళయ్య.

మంచిపొగరుగా ఉంది ఆ పాము. కాళయ్య సరిగా దాని పడగదగ్గరా, తోక దగ్గరా పట్టుకున్నాడు. బుసకొడుతూ తప్పించుకొనే ప్రయత్నం చేస్తూంది.

రాత్రి నేను తోక పట్టుకుని లాగిన పాపే అది.

నిలువు గుడ్లేసుకుని నిలబడ్డాంనేనూ, రాజారావూ. ★


బాధ నుంచి సత్వర నివారణ కోసం




కొత్త
అనాసిన్
దీన్లో
బాధనివారణశక్తి
ఎక్కువగా ఉంది

కొత్త అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధ నివారక ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

తలనొప్పి, జలుబు, పడిశెం, ఫ్లూ, నడుంనొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, వీటి కోసం చాలా బాగా పనిచేస్తుంది.

కేవలం అనాసిన్ పైనే విశ్వాసం ఉంచండి.

ఇప్పుడు సురక్షితమైన కొత్త ప్యాకింగ్‌లో దొరుకుతోంది



శక్తివంతమైన మరియు విశ్వసనీయమైన
మేనర్స్
అనాసిన్*

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారించే ఔషధం

GM-1-82 TL

* ట్రేడ్ మార్క్ యొక్క లైసెన్సు పొందిన వాడకం దారులు :
జెఫ్రీ మేనర్సు & కం. లి.